
# గెస్ట్ ఫ్యాకల్టీ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు3 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల నందు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమెస్ట్రీ, జువాలజీ, బోటనీ, కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్ సబ్జెక్టుల్లో కళాశాలలో ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు గాను తగిన అర్హతలు పీజీ, బీఈడీ, బోధన అనుభవం గల అభ్యర్థులు తమ జిరాక్స్ ధృవపత్రాలతో 05-08-2022 శుక్రవారం ఉదయం 9.00 గంటలకు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలికలు) రామాయంపేట, మెదక్ జిల్లా నందు డెమో నిర్వహించి ఎంపిక చేయబడునని జిల్లా సమన్వయ అధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేయించుకుని డెమోకు హాజరు కావాలని కోరారు. తగిన అర్హతలు గల అభ్యర్థులు ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయబడతారని, ఎంపికైన వారికి కళాశాల నుండు నెలకు 18000 రూపాయలు భృతి చెల్లించబడుతుందన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


# వీధి వ్యాపారులు 10వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి

**సదాశివపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వీధి వ్యాపారుల దృష్ట్యా పట్ట ణంలో స్ట్రీట్ వెండింగ్ జోన్లలో భాగంగా బ్లాక్ ఆఫీసు కార్యాలయంను ఆనుకొని ఉన్న భాగాన్ని ప్రస్తుతం గ్రీన్ జోన్‌గా ప్రకటిస్తు అట్టి ప్రాం తంలో వీధి వ్యాపారుల చేయూత నిమిత్తం 26వెండింగ్ స్టాల్స్‌ను నిర్మించి వ్యాపారులకు కేటాయించడం కొరకు నిర్ణయించడం జరిగిం దని మున్సిపల్ కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ పట్టణంలో గుర్తింపు పొందిన సమస్త వీధి వ్యాపారులకు ఈ నెల 4వ తేదీ నుండి 10వ తేదీ మధ్యాహ్నం 12గంటల లోపు మున్సిపల్ కార్యాలయంలో మెప్మా విభాగం నందు టిఎంసి/సివోలకు మీ వ్యక్తి గత దరఖాస్తును కార్యాలయ పని వేళలో సమర్పించాలన్నా రు. సమర్పించిన దరఖాస్తులను ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు లాటరీ పద్దతిన హాజరైన వీధి వ్యాపారుల ముందు లా టరీ తీసి దుకాణాలను కేటాయించడం జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల వీధి వ్యాపారులు అందరు తమ దరఖాస్తును మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగం నందు సమర్పించి లాటరీ తీసే రోజు 12వ తేదీన మధ్యాహ్నం 3గంటలకు హజరు కావాలని ఆయన కోరారు.



అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న వెంకటేశం గుప్త

## డబుల్ బెడ్‌రూం ఇళ్లు పారదర్శకంగా ఇవ్వండి

### వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్యక్షులు వనపర్తి వెంకటేశం గుప్త

**మెదక్ రూరల్, ఆగస్టు3 ప్రభాతవార్త:** నిరుపేదలకు ప్రభుత్వం నిర్మించి ఇచ్చే డబుల్ బెడ్‌రూం ఇండ్లను పారదర్శకంగా ఇవ్వాలని వైఎస్ఆర్‌టీపీ జిల్లా అధ్య క్షులు వనపర్తి వెంకటేశం గుప్త అన్నారు. బుధవారం మెదక్ కలెక్టరేట్‌లో అద నపు కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సొంత జాగాలో ఇళ్లు కట్టుకునే వారికి ప్రభుత్వం తరపున సాయం అందిం చేవారన్నారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం హర్షణీయమే కానీ, ఇందులో పార్టీ నాయకుల జోక్యంతో అవకత వలు జరుగుతున్నాయని సమాచారం ఉందని, కావున మెదక్ జిల్లాలో డబుల్ బెడ్‌రూం నిర్మించి ఇచ్చే విషయంలో ప్రభుత్వ అధికారుల ద్వారా నిజమైన అర్హులను గుర్తించి పాదర్శకంగా, నిష్పక్షపాతంగా నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, అతి క్, సల్మాన్ తదితరులు ఉన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి




లోక్‌అదాలత్‌పై సూచనలు చేస్తున్న శశిధర్‌రెడ్డి

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, తెలంగాణ హైకోర్టు, హైద్రాబాద్ వారి ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 13వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ శశిదర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని జిల్లా కోర్టు నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ మాట్లాడుతూ పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు జాతీయ లోక్ అదాలత్ నందు క్రిమినల్ కాంపౌండబుల్ కేసు లు, 138 యాక్టు కేసులు, ఎక్సైజ్ కేసులు రాజీ పడేలా చేసుకోవాలని సూచించారు. స్పెషల్ ఎక్సైజ్ కోర్టు జడ్జి హన్మంత్‌రావు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజు మార్గమని, అందుకు అపరిష్కృతంగా ఉన్న కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని వివరించారు. సమావేశంలో న్యాయమూర్తు లు,న్యాయవాదుల ఏ నిర్మల, పోలీసు అధికారులు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక పూర్తి

### ఆర్డీవో ఎం నగేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో ఎం నగేష్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగష్టు 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలంలోని ఫసల్‌వాది, కులబ్‌గూర్, సంగారెడ్డి పట్టణ మున్సి పాలిటికి సంబంధించి డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ బుధ వారం సంగారెడ్డి సమీపంలోని ఒక ప్రవేట్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ స్థానిక ఆర్డీవో ఎం నగేష్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ల్యాటరీ పద్ధతిలో లబ్ధిదారుల ఎంపికను నిర్వహించారు. పైన పేర్కొన్న లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. సంగారెడ్డి మున్సి పాలిటీకి సంబంధించిన 265 మందిని, ఫసల్‌వాదికి సంబంధించి 44 మం దిని, కులబ్‌గూర్‌కు సంబంధించి 18 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని సంగారెడ్డి తాహసిల్దార్ జె స్వామి తెలిపారు. లబ్ధిదారుల గృహప్రవేశాల కార్యక్రమాన్ని పై అధికారుల ఆదేశానుసారం నిర్వహించడం జరుగుందని ఆయన అన్నారు. లబ్ధిదారుల ఎంపిక సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి సంబంధించి 265 మందిని ఎంపిక చేసినప్పటికి, మున్సిపాలిటీకి సంబంధించిన ఒక్క ప్రజాప్రతినిధిలేకపోవ డంతో పాటు ఏఒక్క అధికారి కూడా హాజరుకాకపోవడం గమనార్హం. ఎంపిక ప్రక్రియ తొందరగా ముగించాలనే అత్రుతతో ఉన్నట్లు కనిపించిందని పలు వురు లబ్ధిదారులు ఆరోపించారు. ల్యాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను స్పష్టంగా చెప్పకుండా తొందర తొందరగా పూర్తిచేశారని పలువురు లబ్ధిదారులు ఆరోపించారు. సంవత్సరాలు తరబడి ఇండ్లు లేనివారకి కాకుం డా ఇండ్లున్నావారికి డబుల్ బెడ్ రూమ్ వచ్చాయని పలువురు అబ్ధిదారులు ఆరోపించారు.

## రేపు ఖేడ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**నారాయణఖేడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 5వ తేదిన ఎంపీపీ అధ్యక్షురాలు చాందీబా యి అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సర్వసభ్య సమావేశం శుక్రవారం నారాయణఖేడ్ ఎంపీపీ సమా వేశమం దిరంలో జరిగే సమావేశానికి ఆయా శాఖల అధికారులు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు. ఆయా శాఖల అధికారులు పూర్తి వివ రాలతో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# పేదలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

### మంత్రి తన్నీరు హరీష్ రావు

**రామచంద్రాపురం, ఆగష్టు 3, ప్రభాతవార్త :** పేదలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయొదని రాష్ట్ర ఆర్థి క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు డాక్ట ర్లకు సూచించారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఈ ఎస్ఐ ఆసుపత్రిలో రూ. 20.73 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టిన ఆధునీకరణ పనులను బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి లు ముఖ్యఅతిథులుగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, భారతీనగర్ కార్పోరేటర్ వెన్నవరం సిం ధుఆదర్శ్‌రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ రామచం ద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రి ఆధునీకరణ పనులు పూర్తి చేసి కార్పొరేట్ స్థాయికి వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందన్నారు. పటాన్‌చెరు ప్రాంత కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదు పాయాలు కల్పించడం సంతోషకరంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. అంతకుముందు ఈఎస్ ఆసుప త్రిలో మంత్రి తిరిగి పరిశీలించారు. ఆర్సీ పురం ఈఎస్ఐ



ఈఎస్ఐ ఆధునీకరణ పనులను ప్రారంభిస్తున్న మంత్రుల హరీష్ రావు, మల్లారెడ్డి

ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు ఉన్న రోగులకు వైద్య సేవలు అందింకపోవడంపై మంత్రి డాక్ట ర్లపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పేషెంట్స్ నిల్, డాక్టర్లు ఫుల్ అన్నట్టుగా ఆర్సీ పురం ఈఎస్ఐ ఆసుపత్రి పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకు ఈఎస్ఐ ఆస్ప త్రిలో డెలివరీలు చేయట్లేదని ఈ సందర్భంగా డాక్టర్లను మంత్రి ప్రశ్నించారు. ముగ్గురు డాక్టర్లు కలిసి జూలై నెల లో మూడు డెలివరీలు చేయడంపై మంత్రి సీరియస్ అయ్యారు. మీకు ఇక్కడ పనిలేకుంటే పటాన్‌చెరు ఏరి యా ఆస్పత్రిలో డ్యూటీ చేయడం అని సూచించారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో నాలుగు సంవత్సరాలుగా డ్యూ టీకి రాని నలుగురు డాక్టర్లపై కూడా మంత్రి ఫైర్ అ య్యారు. వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని సూప రింటెండెంట్‌ని ప్రశ్నించారు. వైద్య పరికరాలు లేవనే సాకుతో డాక్టర్లు పనిచేయడం లేదని చెబుతున్నారనీ, మీ సూపరింటెండెంట్ నోడల్ ఆఫీసర్ అయినప్పుడు ఎం దుకు వైద్య పరికరాలు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రభు త్వ డాక్టర్ల సమన్వయంతో పనిచేసినప్పుడే పేద ప్రజల కు న్యాయం జరుగుతుందని మంత్రి అన్నారు. డాక్టర్లకు దండం పెట్టి చెబుతున్నా దయచేసి పని చేయండని మంత్రి చెప్పారు. మీ వైద్య వృత్తికి న్యాయం చేయాలని డాక్టర్లకు మంత్రి హరీష్ రావు కోరారు.

### సీఎం కేసీఆర్ చొరవతో ఈఎస్ఐ ఆసుపత్రులు పటిష్టం : మంత్రి మల్లారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం ఈఎ స్ఐ ఆసుపత్రిలను పటిష్టం చేసి, వైద్య సేవలు అందిస్తు న్నారని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఆసు పత్రిలో చేపట్టిన ఆధునీరణ పనులను పూర్తి చేసు కోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. త్వరలోనే పటాన్‌చెరులో 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో కార్మికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ శాసన మండలి ప్రొటెం చైర్మన్ వెన్నవరం భూపా ల్‌రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, కార్పొరేటర్ల వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్, మెట్టు కుమార్ యాదవ్, అమీ న్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న స్ఫూర్తితో ముందుకు సాగాలి

### గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్

**నారాయణఖేడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోసం పోరాడిన సర్వాయి పాపన్న స్ఫూర్తితో గీత కార్మికులు ముందుకు సాగాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ అం బేడ్కర్ భవనంలో సామాజీక చైతన్య సభ గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అంజన్నగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం పనిచేసి అమరులైన త్యాగమూర్తులన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 2వ తేది నుంచి 18వ తేది వరకు గ్రామ గ్రామాన సామాజీక చైతన్య యాత్రలు, సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం అమరజీవి బొలగాని పుల్లయ్య వర్థంతి నుంచి సర్వాయి పాపన్న జయంతి వరకు అమ రుల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా యాత్రలు నిర్వహిస్తున్నామన్నారు. కల్లు గీత కార్మికుల హక్కుల కోసం పోరాడిన అమరులు ధర్మభిక్షం, తొట్ల మల్సూరు, బైరు మల్లయ్య, చిన్న మల్లయ్య, బొలగాని పుల్లయ్య, చేన్నగౌడ్‌ల గురించి నేటి తరానికి తెలియజేస్తామన్నారు. రాష్ట్రంలో ఉన్న కల్లు గీత కార్మికుల సమ స్యలను వెంటనే పరిష్కరించి ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఆయన విగ్రహాన్ని గోల్కొండ కోటలో ప్రతిష్టించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ




సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అంజాగౌడ్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, బిఎస్‌పి పార్టీ నాయకులు పండరి, మారుతి, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు రాంచందర్‌గౌడ్, లక్ష్మాగౌడ్, భూ మాగౌడ్, సాయాగౌడ్, యాదగిరిగౌడ్, మల్లేశంగౌడ్, కమలాకర్‌గౌడ్, సుదర్శ న్‌గౌడ్, అంజాగౌడ్, బీమాగౌడ్, గణేష్‌గౌడ్,ఎల్లాగౌడ్, మల్లేశంగౌడ్, కృష్ణాగౌడ్, శివగౌడ్, నర్సింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కానా వ్యయ్‌కి ఎదురుగా నినాదాలు చేస్తున్న విఆర్‌ఎలు

## మంత్రి కాన్వాయ్‌కి అడ్డం తిరిగిన విఆర్‌ఏలు

**ములుగు, అగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు విఅర్‌ఎలా నిరసన సెగ తగిలింది. ములుగు రైతు వేదికలో ధరిణి పట్టాదారు పాస్ బుక్‌లా పంపిణీకి వచ్చిన మంత్రి హరీష్‌రావు కానా వ్యయిని విఆ ర్‌ఎలుఅడ్డుకున్నారు. విఅర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హులైన విఆర్‌ఎలకు పదోన్నతులు కల్పించాలని నినాదాలు చేశారు. అక్కడే ఉన్న పోలీసులు వెంటనే వారిని అడ్డగించి నిరసనను నిలుపు దల చేశారు. విఅర్‌ఎలను చూసిన మంత్రి హరీష్‌రావు కారులోంచి చెయ్యి బయటకు పెట్టి సానుకూలంగా ఊపుతూ వెళ్లిపోయారు. కా ర్యక్రమంలో వీఅర్‌ఏ జెఎసి అధ్యక్షులు అంజనేయులు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ అసెంబ్లీలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయా లని లేనియెడల అందోళనలు చేస్తామన్నారు.

# ప్రజాసంక్షేమ పథకాలు వద్దన్న బీజేపీ మాకు వద్దు

### మంత్రి తన్నీరు హరీశ్‌రావు

**మర్కుక్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):** ప్రజా సంక్షేమ పథకాలు వద్దన్న బిజెపి మాకు వద్దని బిజెపిని రద్దు చేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మం త్రి తన్నీరు హరీశ్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని శివా రువెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన రెండు పడకల గృహ ప్రవేశాలకు బుధవారం మంత్రి హరీశ్‌రావు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతా ప్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం పట్టా సర్టిఫికెట్లను లబ్దిదారు లకు అందజేశారు. అంతకు ముందు మంత్రి హరీశ్‌రావుకు డప్పుచప్పుళ్ళతో గ్రామస్తులు, మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం తెలిపారు. శివారువెంకటాపూర్‌లో 45 డబుల్ బెడ్‌రూం గృహాలు ప్రారంభానికి రాత్రి అంతా నిద్ర లేక 2 గంటలకు పడుకొని పొద్దున 4 గంటలకు లేచి కష్టపడి సిద్ధం చేసిన అధికారులను, సిబ్బందిని అభినందించారు. అనంతరం ఏర్పా టుచేసిన సమావేశంలో మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రజా సంక్షేమ పథకాలు వద్దని, రైతులకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు పథకాలు వద్దనడం విడ్డూరమన్నారు. పైగా ఉపాధిహామీ పథకంలో పనికి వచ్చి రెండుసార్లు ఫోటో దిగితేనే పైసలు ఇస్తామని బిజెపి ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులు, పేదల సంక్షేమం కోసం ఆలోచన చేస్తున్నారని తెలిపారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కెసిఆర్ ప్రభుత్వంపై బిజెపి, కాంగ్రెస్ విమర్శలు చేస్తుందని ఆరోపించారు. ఒకనాటి శివారువెంకటాపూర్ నేడు సిఎం కెసిఆర్ వచ్చాక గ్రామ అభివృద్ధి గురించి అందరికి తెలిసిందన్నారు. గత గజ్వేల్ పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎ దురైన కష్టాలను గుర్తుచేసి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఈ రోజు 45 ఇళ్ళకు గృహ ప్రవేశాలు చేసుకున్నామని, మిగిలిన ఇళ్ళకు ఇంటి అడుగు జాగలో ఇల్లు కట్టుకునేందుకు రూ.3 లక్షలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ ఏఎం సి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మం గమ్మరాంచంద్రం, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, స్థానిక సర్పం చ్ మంజుల నర్సింలు, ఎంపిటిసి లక్ష్మినర్సమ్మ, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గుండ రంగారెడ్డి, రాష్ట్ర రైతుబంధు సభ్యుడు దేవి రవీందర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ప్రవీణ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, మండల కో-ఆప్షన్ సభ్యులు సాహెరనరేష్, వంటిమామిడి ఎఎంసి డైరెక్టర్ రాందాస్‌గౌడ్, సర్పంచ్‌లు భాగ్యబిక్షపతి, భాస్కర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బాల్‌రాజు, ఎంపిటిసి ధనలక్ష్మికృష్ణ, నాచారం చైర్మన్ హరిపంతులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కనకయ్య, ఉపసర్పంచ్ రాజు, తహసీల్దార్ అహ్మద్ ఖాన్, ఎంపిడిఓ ప్రవీణ్, ట్రాన్స్‌కో ఏఈ సత్యం, మిషన్ భగీరథ ఏఈ తిరుమల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

# రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో పార్టీకి ఎలాంటి నష్టం లేదు

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మామిళ్ల ఆంజనేయులు

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు3 ప్రభాతవార్త:** మును గోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాం గ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం వల్ల ఎలాంటి నష్టం లేదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి మామిళ్ల ఆం జనేయులు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో ఆయన విలే కరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోటు దారుడిగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాం ధీని ఈడీ ఎంక్వ యిరీకి పిలిచిన రోజునే రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ వ్యతి రేక శక్తులై న అమిత్‌షాను కలవడం సోనియా గాంధీని, కాంగ్రెస్ పార్టీని అవమానించిన వెన్నుపోటుదారుడైన రాజగోపాల్‌రెడ్డిని పార్టీ ఇప్పటికే అనేక మార్లు క్షమిం చడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను బలహీన పరిచే విధంగా పత్రిక ప్రకటనలు ఇస్తూ బీజేపి కి అనుకూలంగా గత రెండు సంవత్సరాలుగా పనిచే స్తున్నటువంటి రాజగోపాల్‌రెడ్డి తన వేల కోట్ల మైనింగ్ కాంట్రాక్టుల కోసం కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటుదారుడిగా ఉంటూ పార్టీకి నష్టపరిచే వారిని పార్టీ నుండి తక్షణమే బహిష్కరించి సస్పెండ్ చేయాలన్నారు. ఇలాంటి నా యకుడు కాంగ్రెస్ పార్టీ నుండి వెళ్లిపోవడం పార్టీకి శుభ సూచకమని అభవర్ణించారు. ఈ సమా వేశంలో మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయు లు గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యాంసుందర్, కౌ న్సిలర్లు రాజలింగం, అవారి శేఖర్, సూఫీ ఇస్మాయిల్, అయితారం నర్సింలు, ప్రభాకర్ పాల్గొన్నారు.

### టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు

రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో బుధవారం మెదక్ పట్టణంలో యువజన కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో టపాసులు కాల్చి, ఒకరికొకరు స్వీ ట్లు తినిపిం చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మహేంద ర్‌రెడ్డి మాట్లాడుతూ తన వ్యాపారాల అభివృద్ధి కోసమే రాజగోపాల్‌రెడ్డి పార్టీ మారు తున్నాడని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి నియోజకవర్గ అభివృద్ధి అనే తప్పుడు మాటలు చెప్తున్నాడన్నారు. ఈ విషయం ము నుగోడు ప్రజలకు అర్థమైందని, వచ్చే ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని అక్కడి ప్రజలు ఓడగొట్టడం తథ్యమ ని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నా యకులు మల్లేష్, ప్రేమ్ కుమార్, దయాసాగర్, నాని, అమీర్, ఆధిల్, బాబు, ఫస్సీ, పరమేష్, అరుపుల బా బు, శాంతి కుమార్, చింటూ, శ్రీశైలం తదితరులు పా ల్గొన్నారు.



గర్భిణీలకు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

**పెద్దశంకరంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీశైల అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం పట్టణంలోని పూసల గల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లి పాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సాయిలు, కమల, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరళ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే బిడ్డకు ఆరోగ్యం



చిప్పల్‌తుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యమని నర్సాపూర్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరళాకుమారి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం సరళాకుమారి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో ఆరోగ్యాన్నిస్తుందన్నారు. పుట్టిన వెంటనే బిడ్డకు ముర్రు పాలు తాగించాలని సూచించారు. అంతేగాక పోషకాహారాలను తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల లక్ష్మణ్ గౌడ్, ఏఎన్‌ఎంలు కవిత, చంద్రకళా, అంగన్‌వాడి టీచర్లు లతీఫ్‌ఉన్నీసా, ఎం.కవిత, ఆశావర్కర్ ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

## తల్లి బిడ్డల మధ్య అనుబంధాన్ని పెంచేది తల్లి పాలే



రుద్రారంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తల్లి బిడ్డ మధ్య అనుబంధాన్ని పెంచేది తల్లి పాలు మాత్రమే అని రుద్రారం సర్పంచి మంచాల లక్ష్మణ్, ఎంపీటీసీ శివకుమార్ అన్నారు. బుధవారం రుద్రారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించగా సర్పంచి మంచాల లక్ష్మణ్, ఎంపీటీసీ శివకుమార్‌లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిన్నపిల్లలకు వారికి వచ్చేటటువంటి పోషక పదార్థాలు తిసుకొని అమ్మపాలు ఎంతో మేలు చేస్తాయని, మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ శ్రీనివాసరావు, ఏఎన్‌ఎం రాజలక్ష్మి, అంగన్‌వాడి టిచర్లు, స్కూల్ చైర్మన్, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 3,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రం 2లో అంగన్‌వాడీ టిచర్లు బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, గర్భిణిలు, బాలింతలు తిసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తల్లిపాలలో పోషక విలువలు, ఔషద గుణాలు ఉంటాయని, శిశువులకు వ్యాధి నిరోదక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టిచర్లు మాలతి, జ్యోతి, రాణిలు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**ఆలస్యంగా కొనసాగిన మండల సర్వసభ్య సమావేశం**

**కౌడిపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ట్రాన్స్‌కో ఏఈ విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమస్యలను పరిష్కరించడంలేదని మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఎంపీపీ సమావేశ మందిరంలో ఎంపీపీ రాజునాయక్ అధ్యక్షతన కౌడిపల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆలస్యంగా ప్రారంభమైన ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులకు వివరించారు. ప్రతి సర్వసభ్య సమావేశానికి ట్రాన్స్‌కో ఏఈ హాజరు కావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి రాజునాయక్ మాట్లాడుతూ వర్షాలు ఎక్కువ పడుతున్నాయని గ్రామాల సర్పంచులు ప్రజలకు ఇబ్బంది కాకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. కౌడిపల్లి విద్యుత్ ఏఈ సమావేశానికి హాజరు కావడంలేదని మరియు గ్రామాలలో విద్యుత్ సమస్యలతో బాధపడుతున్నారని ఎంపీపీ రాజునాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలే వర్షాకాలంలో కరెంట్ సమస్యలు తీవ్రంగా ఉంటాయని వాటిని దృష్టిలో పెట్టుకొని ఏఈ సకాలంలో ట్రాన్స్‌కో కార్యాలయానికి వచ్చి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కవిత, అమర్‌సింగ్, ఎంపిడీవో భారతి, డిప్యూటీ తహసీల్దార్ దారాబాబ్, ఎంపిటిసిలు ప్రవీన్, సర్పంచులు నరహరి, ఎల్లం పద్మ కిష్టయ్య, చంద్రశేకర్ గుప్తా, లఖ్యానాయక్, రమేష్‌నాయక్, రాజునాయక్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**కొల్చారం, ఆగస్టు3 ప్రభాతవార్త:**

వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వీఆర్‌ఏల మండల అధ్యక్షులు అబ్బాస్ అన్నారు. వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండల కేంద్రమైన కొల్చారంలోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన బస్టాండ్ ఆవరణలో వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్‌ఏలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు పోచయ్య, భూమమ్మ, రామయ్య, శివయ్య తదితరులు ఉన్నారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి

**విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ**

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యాక్రమంలో భాగంగా ఈనెల 13, 14,15వ తేదీలలో "హర్ ఘర్ తిరంగా" నినాదంతో ప్రతి ఇంటిమీద జాతీయ జెండాను ఎగురువేయాలని విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా అధ్యక్షుడు పబ్బ సత్యనారాయణ కోరారు. బుధవారం రామాయంపేటలోని విహెచ్‌పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవ్ అనేది దేశమంతా కుల, మత రహితంగా భారతీయులందరూ జరుపుకునే పండుగ అని అన్నారు. స్వాతంత్ర్యం సాధించి 75 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా ప్రజల్లో జాతీయవాద భావాలు, దేశ భక్తిని పెంపొందించాలనే ఒక మంచి సదుద్దేశంతో ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రతి ఇంటిమీద మన జాతీయ జెండాను ఎగురవేసి భారతీయులందరిని ఇందులో భాగస్వాములను చేయాలనే ఒక దృఢ సంకల్పంతో ముందుకుసాగుతున్నారన్నారు. మనం కూడా ఈ మహాయజ్ఞంలో పాలుపంచుకొని దేశానికి మద్దతుగా నిలబడదాం అన్నారు. మనకు స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుందామన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించాక మొదటిసారి పౌరులందరూ తమతమ ఇళ్లపైన జాతీయ జెండాను ఎగురవేసుకునే అవకాశం వచ్చిందని, అందరరం వినియోగించుకుందామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం, జిల్లా కోశాధికారి ఎర్రం ముత్యాలు, పట్టణ సంయోజక్ మనిక్ పడకంటి సంగమేశ్వర్, లక్ష్మీనారాయణ, పోచమ్మల సురేష్, రచిత్‌కుమార్, గోపి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న విహెచ్‌పి నేతలు

## ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని కలిసిన పైడి శ్రీధర్‌గుప్త

**నర్సాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిని హైదరాబాద్‌లో బుదవారం టిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో రైస్‌మిల్లర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను ఎంపికి వివరించారు. రైస్‌మిల్లుల్లో మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎఫ్‌సిఐ కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని ఎంపిని కోరినట్లు శ్రీధర్‌గుప్త తెలిపారు. ఇందుకు ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలోని రైస్‌మిల్లుల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎంపి హామీ ఇచ్చినట్లు పైడి శ్రీధర్‌గుప్త తెలిపారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్

## ముగిసిన విఆర్‌వోల శకం



చిన్నశంకరంపేటలో విఆర్‌వోలను రిలివ్ చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వర్‌రావు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో విఆర్‌వోల శకం ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం విఆర్‌వో వ్యవస్థను రద్దు చేయడంతో, ఇప్పుడు వారిని ఇతర ప్రభుత్వ శాఖల్లోకి సర్దుబాటు చేసేలా నిర్ణయం తీసుకుంది. చిన్నశంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న ఐదుగురు వీఆర్‌వోలను బుధవారం తహసీల్దార్ రాజేశ్వర్‌రావు రిలీవ్ చేశారు. ఇందులో మన్నె ప్రభాకర్ - వాణిజ్య పన్నుల శాఖ మెదక్, బాలయ్య - పంచాయతీ రాజ్ శాఖ మెదక్, వెంకటేశం-రీజనల్ జాయింట్ డైరెక్టర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ హైదరబాద్, చంద్ర్య-రీజనల్ జాయింట్ డైరెక్టర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ హైదరబాద్, ముత్యాలు-బోర్డ్ ఆఫ్ ఇంటర్మిడియేట్ ఎడ్యుకేషన్ హైదరబాద్‌లలో వివిధ శాఖలకు వెళ్లినట్లు తహసీల్దార్ తెలిపారు.

## తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం : ఎంపిపి, జడ్‌పిటిసి

**రాయపోల్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** తల్లిపాలతో పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, సిడిపివో వెంకటరాజమ్మ, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి అన్నారు. బుధవారం రాయపోల్‌లోని రైతు వేధికలో మండల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిడ్డ పుట్టినప్పుడి నుండి మొదలుకొని ఆరు నెలల వరకు తల్లిపాలు తప్ప వేరే ఇతర పదార్థలు ఇవ్వకూడదని అన్నారు. తల్లిపాలు చంటి పిల్లలకు తేలికగా జీర్ణమవుతాయన్నారు. తల్లిపాలలో పోషకాహార పదార్థలతో పాటు మాంసకృత్తులు విటమిన్ ఏ ఉంటుందన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సూపర్‌వైజర్‌లు డెబోరా, బార్గవి, శ్రీలక్ష్మి, సర్పంచ్ మౌనికరాజిరెడ్డి, ఎంపీటీసీ యాదమ్మ, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గ్రేసిబాయి

**హవేళిఘనపూర్, ఆగస్టు3 ప్రభాతవార్త:** నూతన తహసీల్దార్‌గా గ్రేసిబాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన జోషి శ్రీనివాస్ శర్మ రాజోలికి బదిలీపై వెళ్లారు. నూతన తహశీల్దార్‌గా గ్రేసిబాయి గద్వాల్ జిల్లా రాజోలి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ నవీన్ కుమార్, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది ఉమామహేశ్వర్, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి రోడ్ల ప్రతిపాదనలను మంత్రికి అందజేత



మంత్రి హరీష్‌రావుకు ఆర్ అండ్ బి రోడ్ల ప్రతిపాదనలు అందజేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, అగస్టు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ నుంచి బేగంపేట, బెజ్జంకి నుంచి నర్సింహులపల్లె, శంకర్‌నగర్, గుగ్గిల్ల గ్రామాల వరకు అర్‌అండ్‌బి రోడ్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే బాలకిషన్ పంపిన ప్రతిపాదనలను బుధవారం మంత్రి తన్నీరు హరీష్‌రావుకు హైదారాబాద్‌లోని అయన కార్యాలయంలో ఎంపిపి లింగాల నిర్మల, టిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి అయనకు అందజేశారు.

## శిశువులకు ముర్రుపాలు సంజీవనిలాంటివి

**మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

పుట్టిన బిడ్డ నుంచి అరు నెలల వరకు ముర్రుపాలు పట్టించాలని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. మున్సిపాలిటీలోని 23, 24వ వార్డులకు చెందిన గర్భిణీ స్త్రీలకు సీమం తాలు, అరోగ్యలక్ష్మి కింద చిన్నపిల్లలకు బలామృతం, పాలు, గుడ్లను అంద జేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు మాట్లాడుతూ తల్లిపాలు పట్టించడం వలన బిడ్డలకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సిద్ధిపేట ప్రభుత్వ అసుపత్రిలో మంత్రి హరీష్‌రావు అన్ని సౌకర్యాలను కల్పించారని ఒక్క రూపాయి ఖర్చు లేకుండ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రసవాలు చేసి కెసిఅర్ కిట్‌లను అందించడం జరుగుతుందన్నారు. ముర్రుపాలు అమృతంతో సమానం అని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పోషకాహార పదార్థాలు తీసుకోవాలన్నారు. చిన్న పిల్లలకు పాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్‌కు దూరంగా ఉండొచ్చనని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, అంగన్‌వాడీ సిబ్బంది సరితా, అంగన్‌వాడీలు శైలజ, వనిత, ఎఎన్‌ఎం శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.




చిన్నపిల్లలకు బలామృతం అందజేస్తున్న మంజులరాజనర్సు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, ఆగస్టు 3 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన రాజి చిన్నమల్లయ్య, కుమారుడు రాజిబాబు మృతిచెందగా వారి కుటుంబాన్ని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల వ్యవధిలో తండ్రి, కొడుకు మరణించడం బాధాకరమన్నారు. ఆయన వెంట నాచారం దేవాలయ కమిటీ డైరెక్టర్ మామిడి నరేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షరీఫ్, మాజీ కౌన్సిలర్ రాంచంద్రాచారి, గజ్వేల్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు కన్నాయాదవ్, బద్రి, గుండ్ర నర్సయ్య, రాజు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**బెజ్జంకి, అగస్టు 3, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ మాజీ సర్పంచ్, టిఆర్‌ఎస్ నేత కనగండ్ల శంకర్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం రాష్ట్ర అహార భద్రత కమిషన్ సభ్యులు వోరగంటి అనంద్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అయన వెంట టిఆర్‌ఎస్ నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు : ఎస్ఐ

**రామయంపేట, ఆగష్టు 3, ప్రభాతవార్త:** రామయంపేట పట్టణంలోని ఓంప్రకాష్ బ్యాటరీ దుకాణం వద్దకు వెళ్లి అతనిపై దాడిచేసి దబ్బులు గుంజుకున్నా మహమ్మద్ ఇబ్రహీం అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపించడం జరిగిందని రామయంపేట ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరైనా మూల్యం చెల్లించుకోవాలిసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# ప్రతిపక్షాల పోరాటం ప్రజా సమస్యలపైనే

**చిన్నశంకరంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

ప్రతిపక్షాలు పోరాటం ఎప్పుడు ప్రజా సమస్యల మిదే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పొతరాజు రమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తే ప్రతిపక్షాలు పోరాటం చేయాల్సిన అవసరం ఉండదన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలను ఏ ఒక్కటి నెరవేర్చ లేదన్నారు. ఫీజు రీయంబర్‌మెంట్‌లో జాప్యం చేస్తుందని, కేజి టు పీజి ఉచిత విద్య, నిరుద్యోగ భృతి, మైనార్టీలకు 12 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, 55 సంవత్సరాలు నిండిన వద్దులకు పెన్షన్లు, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇలాంటి హామిలు ఎ ఒక్కటైన నెరవేర్చారా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలను వంచించి ఒట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యల మిద చర్చ పెట్టినప్పుడు ఎ ఒక్కరు రాలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కాని, జిల్లాలో కాని ప్రతిపక్ష పార్టీ పాత్ర సమర్ధ వంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉనికి కోసం ఎప్పుడు పోరాటాలు చేయదని, కేవలం ప్రజా సమస్యల మిదే పోరాటం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో,మెదక్ జిల్లాలో టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి మండలంలోని ఎంపీపీ పదవిని కైవసం చేసుకున్నామని ఆయన అన్నారు. చిన్నశంకరంపేట నుండి నార్సింగి మండలం నూతనంగా రోడ్డు నిర్మిస్తున్న రహదారి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిదులతో నిర్మిస్తుందె తప్ప, అందులో టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. ఇప్పటికైన మండల నాయకులు మొద్దు నిద్ర వీడి చిన్నశంకరంపేట-జంగరాయి రోడ్డును బాగు చేయాలని ఆయన హితబోద చేశారు. మండలంలోని చాలా గ్రామాలు రోడ్డు సరిగ్గా లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని, చిత్త శుద్ది ఉంటే బడ్జెట్‌ను తెచ్చానని చెప్పుకోవడం కాకుండా పనులు చేసి నిరుపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఉనికి చాటుకోవాల్సిన అవసరం లేదని, టీఆర్‌ఎస్ పార్టీ లాగా మోసపూరిత వాగ్దానాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి చెతకాదని అన్నారు. అభివృద్ధిపైన టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చర్చకు సిద్దమా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యం గౌడ్, ఎంపీపీ ప్రసాద్ గౌడ్, నాయకులు అంజాగౌడ్, యాదగిరి ఉన్నారు.



మాట్లాడుతున్న పొతరాజు రమణ



'తొలిమెట్టు' శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ప్రాథమిక ఉపాధ్యాయులకు 'తొలిమెట్టు' శిక్షణా కార్యక్రమం

**రామాయంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** ప్రాథమిక స్థాయిలోని 1 నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు మౌలిక భాష గణిత సామర్థ్యాల సాధనకై ప్రాథమిక ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు "తొలిమెట్టు" శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానంలో కనీస సామర్థ్యాలు సాధించడానికి ఏ విధమైన పద్ధతులు చేపట్టాలి, ఎలా మదింపు చేయాలి అనే విషయాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ తర్వాత ఆగస్టు 16వ తేదీన ప్రతి విద్యార్థికి ప్రారంభ పరీక్ష నిర్వహించి వారి సామర్థ్యాలను నమోదు చేయడం జరుగుతుంది. దీనికిగాను ఆర్పీలు చిట్యాల వెంకటరెడ్డి, మోతె నర్సాగౌడ్, భాగ్యలక్ష్మి, మానసశ్రీనివాస్, తెలుగు, ఇంగ్లీష్, గణితం, పరిసరాల విజ్ఞానం కు సంబంధించిన ప్రతి ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్, పీరియడ్ ప్లాన్లు ఎలా తయారుచేయాలనే విషయాన్ని క్షుణ్ణంగా ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రామాయంపేట మండలంలోని ఉపాధ్యాయులు రెడు జట్లుగా విభజించి రెండు విడతలుగా ఆగష్టు ఒకటి రెండు తీదీలలో కొందరికి, మూడు, నాలుగు, ఆరు తేదీలలో కొందరికీ మరో ధపా శిక్షణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సబ్బని శ్రీనివాస్, ఐరేని రవీందర్ గౌడ్, నవాత్ ప్రమోద్, సురేష్, నర్సా గౌడ్, ఉదయ్, నవీన్ కుమారట్, మహేశ్వరి, జ్యోతి, రాజేశ్వరీ, మమత, కృష్ణారెడ్డి, ప్రణతి పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన ఎంఇవో



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న మౌళిక భాషా గణిత సామర్థ్యాల(ఎఫ్‌ఎల్‌ఎన్) శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాధికారి నీలకంఠం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పాఠశాలల్లో అమలు పరచాలన్నారు. మొదటి విడత మూడు రోజుల శిక్షణ ముగిసిందని, రెండవ విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమం మిగితా ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు ఉంటుందని తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగించొద్దు : ఎంపిడివో



షాప్ యజమానికి జరిమానా విధిస్తున్న దృశ్యం

**కొల్చారం, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్లాస్టిక్ విషయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధలను పాటించాలని ఎంపీడీవో ప్రవీణ్ సూచించారు. బుధవారం కొల్చారంలోని బస్టాండ్ వద్దగల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్ద ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, స్ట్రాన్లు ఉండటంతో ఎంపి డీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి అంజయ్యలు షాప్ యజమానికి రూ. 1000 జరిమానా విధించారు. ఈ సందర్భంగారు వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్‌ను వినియోగించవద్దన్నారు. ప్లాస్టిక్‌ను ఎక్కడ పడితే అక్కడ పడవేయడం వల్ల భూ కాలుష్యం పెరుగుతుందని, తద్వారా పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్లాస్టిక్ విషయంలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ నియమ నిబంధలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## పేదింటి వధువు వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేత

**నర్సాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన రమాదేవి బాల నర్సింలు దంపతుల కూతురు సంగీత వివాహానికి బుదవారం నాడు శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు టిఆర్‌ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ తన వంతు సహాయంగా పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వధువు కుటుంభ సభ్యులు,బంధువులు బండారి గంగాధర్ కుప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ మేరకు బండారి గంగాధర్ తాను సంపాదించిన సంపదలో 70 శాతం సంపాదనను ప్రజా సేవా కార్యక్రమాలకు ఖర్చు పెడుతూ అందరి మన్ననలు పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

## ఛలో హైదరాబాద్‌కు తరలిన సిఐటియు నాయకులు

**నర్సాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త:**

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు సిఐటియు అధ్వర్యంలో బుదవారం నిర్వహిస్తున్న చలో హైద్రాబాద్ కార్యక్రమానికి నర్సాపూర్ నుండి సిఐటియు నాయకులు కార్మికులు తరిలి వెళ్ళారు. ఈ మేరకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, కార్మికులు లక్ష్మినారాయణ, వెంకట్‌చారి, శేఖర్, నర్సింలు, దుర్గేష్, వీరాస్వామి తదితరులు తరిలి వెళ్ళారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,వేతనాల జివోలను సవరించాలని డిమాండ్ చేస్తు ఛలో హైద్రాబద్ కార్యక్రమాన్ని నిర్వహించగా తాము రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వెళుతున్నట్లు వారు తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి : సర్పంచ్

**నిజాంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త:** ప్రతి వ్యక్తి తాను పరిశుభ్రతను పాటించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాల్సిన సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందని సర్పంచి లద్ధ ప్రీతి అన్నారు. మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా వీధుల గుండా, మురుగు కాలువల వద్ద గడ్డిని తొలగించుటకు గాను గడ్డి మందును పిచికారీ చేయడం జరిగింది. అలాగే హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటి, ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లద్ధ సురేష్, పంచాయితీ కార్యదర్శి ఆరిఫ్ హుస్సేన్, అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.



మొక్కలను అందజేస్తున్న దృశ్యం

### మైనార్టీ గురుకులంలో అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్‌లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు చదువుకునేందుకు స్పాట్ ఆడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎంఈసీలోలో 25 ఖాళీలు,సీఈసీలో 20 ఖాళీలు ఉన్నాయని ఆయన తెలిపారు. ముస్లిం మైనార్టీ కోట విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు. అడ్మిషన్ కొరకు వచ్చే విద్యార్థులు టీసీ, పదవ తరగతి మెమో,బోనాఫైడ్, తీసుకుని స్పాట్ ఆడ్మిషన్‌కు రావలని ఆయన తెలిపారు.

### విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ

**సదాశివపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సదాశవపేట పట్టణంలోని రవీంద్ర మోడల్ స్కూల్‌లో స్కూల్ కమిటి, పూర్వ విద్యార్థులు, పట్టణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ అధ్వర్యంలో బుధవారం స్కూల్ ఆవరణలో విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు స్కూల్ ఫస్ట్ బ్యాచ్ రాచన్న, యోగ టీచర్ పరమాత్మ, గ్రాడ్యుయేషన్ అధ్యక్షులు విశాల్, రిపోర్టర్ ఎర్ర వీరేందర్, రాధాకృష్ణ, బిసి నాయకులు సత్యనారాయణగౌడ్, భగవాన్, ప్రిన్సిపాల్ కీర్తన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ కుర్చీలు, సామాగ్రి అందజేత



పాఠశాలకు సామాగ్రిని అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

**హత్నూర, ఆగస్టు 3, ప్రభాతవార్త:** బుధవారం నాడు దౌల్తాబాద్ హైస్కూల్లో చదువుకున్నటువంటి 1995-96 సంవత్సరానికి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాల విద్యార్థులు కోసం గ్రీన్ బోర్డులు, అలాగే అధ్యాపక సిబ్బంది కోసం 15 కుర్చీలు, కాంప్లెక్స్ మీటింగ్‌ల కోసం అవసరమైన 30 ప్లాస్టిక్ కూర్చీలను సుమారు 50 వేల రూపాయల సామాగ్రిని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హత్నూర మండల ఎంపీపీ వావిలాల నర్సింలు, దౌల్తాబాద్ గ్రామ సర్పంచ్ కొన్యాల వెంకటేశం, ఎంపీఓ సువర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పూరన విద్యార్థులు సతీష్ నర్సింలు, అనిల్, మల్లేష్ యాదవ్, శీను, పెంటయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**మనూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లోని ఉన్నత పాఠశాలలో బుధవారం శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హైద్రాబాద్ అఫ్జల్‌గంజ్‌లోని ప్రభుత్వ దంత కళాశాల డెంటిస్టులు డాక్టర్ సంతీప్ కుమార్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ మౌనిక, డాక్టర్ కీర్తి, డాక్టర్ శగుప్తా ఫాతిమా డాక్టర్ సుష్మిలలు శిబిరానికి చేరుకున్న వారికి దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేశారు. శిబిరంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శంకరప్ప, పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు రాంచందర్, దారం వివేకానంద, ఆరిటి రాంచందర్, గంపల రేణుక, గంపల మీనా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు యాదగిరి, లక్ష్మన్, చంద్రకాంత్, లక్ష్మన్, ధన్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గన్నారు. గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు కృతజ్ఞతగా గ్రామస్థులు జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు.

### రుణాలు పొంది ఆర్థికంగా స్థిరపడాలి : ఏపీడీ



దుకాణాలను పరిశీలిస్తున్న ఏపిడి భీమయ్య దృశ్యం

**పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త :** స్వయం సహాయ సంఘాల ద్వార రుణాలు పొందిన వారు ఆర్థికంగా స్థిరపడేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఏపిడి భీమయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేటతో పాటు మండలంలోని పొడిచాన్‌పల్లి గ్రామాల్లో ఐకేపి ద్వార ఆర్థిక సహాయం పొంది కొత్తగా ఆయా వ్యాపారాలు చేస్తున్న స్వయం సహాయక సంఘాల దుకాణాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలుసూచనలు, సలహాలు అందచేశారు. కార్యక్రమంలో ఏపియం సాయిలు, సీసీలు శివరంజని, పద్మ ఇంద్రారాణి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ

**కంది, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కందిలోని 12వ వార్డులో ఇంటింటికి 6మొక్కలను పంపిణి చేశారు. గ్రామ సర్పంచ్ విమల వీరేశం, పంచాయితీ కార్యదర్శి, వార్డు సభ్యులు కలిసి ఇంటింటికి 6 మొక్కలు అందించి మొక్కలను నాటుకుని సంక్షరించుకుంటూ చెట్లుగా పెరిగేలా చూడాలని సూచించారు. చెట్ల పెంపకంతో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు వారు అవగాహన కల్పించారు.

### ఢిల్లీ వసంత్ పాదయాత్రకు అన్యూహ్యా స్పందన

**-దళితుల సమస్యలపై ఫోకస్ : ఢిల్లీ వసంత్**



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న ఢిల్లీ వసంత్ దృశ్యం

**జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జయహో జహీరాబాద్ పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యంగా స్పందన వస్తోంది. పాదయాత్రలో దళితుల సమస్యలపై ఢిల్లీ వసంత్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. జహీరాబాద్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల గుండా కోహీర్ మండలానికి చేరుకుంది. 6 రోజులుగా సాగుతున్న పాదయాత్రలో ప్రజలు పడుతున్న పాట్లను తెలుసుకోవడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఢిల్లీ వసంత్ అడగితెలుసుకుంటున్నారు. 6వరోజు పాదయాత్రలో భాగంగా మేదపల్లి, ఈదుపల్లి, దిగ్వాలన యువకులుఎ మహిళలు, రైతులు తమ మద్దతు ప్రకటించారు.

### నూతన పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ

**గుమ్మడిదల, ఆగస్టు 3, ప్రభాతవార్త:** గుమ్మడిదల మం డలంలోని నూతనంగా అందించబోయే పోలీస్‌స్టేషన్‌ను బుధ వారం నాడు సంగారెడ్డి జిల్లా ఎస్పీ రమణ కుమార్, పటా న్‌చెరు డీఎస్పీ భీమ్‌రెడ్డి, జిన్నారం సిఐ వేణు కుమార్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీ లించి వివరాలు అడిగి తెలుసుకున్నారని ఎస్ఐ విజయ్ కృష్ణ తెలిపారు. త్వరలో ప్రారంభించబడి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని ఆయన తెలిపారు.

# వీఆర్ఏల హామీలు నెరవేర్చాలి



విఆర్ఏలకు మద్దతు ప్రకటిస్తున్న ఆశప్ప

**సదాశివపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం టిఆర్ఎస్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ సదాశివపేట పట్టణ తహసీల్దార్ కార్యాలయం ముందు గత పది రోజులుగా నిర్వహిస్తున్న నిరవదిక సమ్మెలో భాగంగా బుధవారం రోడ్డు ఊడ్చి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా విఆర్ఏల మండల అధ్యక్షులు చాపల రాజు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విఆర్ఏలకు అడగకుండానే ఉచిత హామీల వర్షం కురిపించి వారికి ఇస్తామన్న మూడు హామీలను పూర్తిగా మరిచిపోవడం జరిగిందన్నారు. 2019లో నిండు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విఆర్ఏలకు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని గత పది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఎలకు పే స్కేలు ఇస్తామని హామి ఇచ్చారని అదే విధంగా అర్హులైన వీఆర్ఎలకు పదోన్నతులు కల్పిస్తామన్నారు. 55సంవత్సరాలు పైబడిన విఆర్ఎలకు వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తామని, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు ముఖ్యమంత్రి నేరవేర్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవికాంత్, కార్యదర్శి శివరాజుగౌడ్, సంజీవులు, నరేష్, ప్రవీణ్, అజయ్, మౌసిన్, దుర్గయ్య, రమేష్, వీరేశం, మహేష్, నిరోష, అంబిక, ప్రభావతి, విమల, యశోధ, రత్నమాల, అనిత పాల్గొన్నారు.



రోడ్లను ఊడుస్తున్న విఆర్ఏల దృశ్యం

### విఆర్ఏలకు మద్దతు ప్రకటించిన ఆశప్ప

**జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** విఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇంచార్జి మొగుడంపల్లి ఆశప్ప డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్ఏలు నిర్వహిస్తున్న దీక్షా శిబిరానికి ఆశప్ప చేరుకుని మద్దతు ప్రకటించారు. ఈ సందర్బంగా ఆశప్ప మాట్లాడుతూ విఆర్ఏల సమస్యలు పరిష్కరించకుంటే తాము ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్ఏల మండల అధ్యక్షులు లక్ష్మణ్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

### ప్రధానోపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ గ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. వంద శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యేక చొరవ చూపిన పాఠశాల ప్రిన్సిపాల్ కేఎస్ జమీల్, జె రాములులను ఎమ్మెల్యే బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సన్మానించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, జిల్ల విజిలెన్స్ సభ్యులు రామకృష్ణ బంటు తదితరులు పాల్గొన్నారు.

### తడ్కల్‌లో టీఆర్ఎస్ బహిరంగ సభ

**భారీగా తరలివచ్చిన టీఆర్ఎస్ శ్రేణులు**



మాట్లాడుతున్న టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌కె గంగారాం

**కంగ్టి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో బుధవారం టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌కె గంగారాం, లలితఆంజ నేయు లు ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. గత 60 సంవత్సరాల నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరిగిందని, చర్చకు సిద్దమా... అని సవాల్ విసిరారు. టీఆర్ఎస్ 7 సంవత్సరాల పరిపాలనలో అభివృద్ధిని ఓర్చుకోలేక ఓట్ల గురించి ప్రజలకు తప్పుదోవ పట్టిస్తున్నారని, చేసింది ఏమిలేక... చెప్పుకోలేక... ప్రజలను ఈ విధంగా మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దెవ చేశారు. అదే విధంగా తడ్కల్ మండల ఏర్పాటుకై స్థానిక ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నిత్యం శ్రమిస్తున్నారని, త్వరలో టీఆర్ఎస్ ప్రభుత్వమే తడ్కల్‌ను నూతన మండల ఏర్పాటు చేస్తామని ఆయన ప్రజలకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తడ్కల్ గ్రామ సర్పంచ్ గడ్డం మనోహర్, ఎంపీటీసీ శ్రీకాంత్, వార్డు మెంబర్లు, ఉప సర్పంచ్‌లు, తడ్కల్ చుట్టుప్రక్కల గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేశారు.

### సేవాలాల్ మహారాజ్, పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపనలు

**రామచంద్రాపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వెలిమెల తాండలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబికా భవాని, సందుగూడెంలో శ్రీ పోచమ్మతల్లి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఈ నెల 23, 24, 25 తేదీలలో నిర్వహించేందుకు పురోహితులు, కుల పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్ణయించారు. బుధవారం వెలిమల తాండలోని సేవాలాల్ మహారాజ్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యాక్రమాల పైన సమావేశం ఏర్పాటు చేశారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సంపూర్ణ సహకారంతో నిర్మించిన రెండు దేవాలయాల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, కౌన్సిలర్లు లచ్చిరాం నాయక్, రవీందర్‌రెడ్డి, సుచరిత కొమరయ్య, కుల పెద్దలు, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బసవేశ్వర విగ్రహం ఆవిష్కరణ

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద శ్రీ మహాతీత్మ బసవేశ్వరుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బసవన్న విగ్రహాన్ని జిల్లా విద్యా శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ సి మదుసూదన్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మా ట్లాడుతూ శ్రీ మహాత్మా గురు బసవేశ్వరవిద్యుత్ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు రామే శ్వర స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బసవేశ్వరుడు సూఇచంఇన మార్గంలో ప్రతి ఒక్కరు పయనించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ బాధ్యులు, విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

### తొలి మెట్టుతో విద్యార్థుల్లో సామర్థ్యం

**-జిల్లా విద్యాధికారి రమేశ్**

**పాపన్నపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తొలి మెట్టు కార్యక్రమంతో విద్యార్థుల్లో విద్యా సామర్థాలు సిధించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రమేశ్ సూచించారు. బుధవారం కొత్తపల్లిలో కొనసాగుతున్న తొలి మొట్టు విఓణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేశ్ మాట్లాడుతూ కరోనా మహమ్మారితో రెండేళ్ల పాటు విద్యార్థులు చదువులు కోల్పోయారని, కనీస సామర్థాలు సాధించలేక పోయారని విచారం వ్యక్తం చేశారు. కనీస సామర్థాలను సాధించేందుకు తొలి మొట్టు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఇఓ నీలకంఠం, కాంప్లెక్స్ హెచ్ ఎంలు ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూం ఇళ్ళ లబ్దిదారుకు పట్టా అందజేస్తున్న మంత్రి హరీశ్‌రావు


### పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వ : మంత్రి హరీష్‌రావు

**ములుగు, ఆగస్టు 3 (ప్రభాతవార్త):** పేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందని సిఎం కెసిఆర్ పేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం, పేద వారికి రూపాయి ఖర్చు లేకుండా డబుల్ బెడ్‌రూం ఇళ్ళు నిర్మించి గృహ ప్రవేశాలు చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బుధవారం ములుగు మండల పరిధిలోని చిన్నతిమ్మాపూర్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ప్రభుత్వం నిర్మించిన రెండు పడకగదుల గృహ ప్రవేశాల కార్యక్రమానికి మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలు హాజరై లబ్దిదారులను గృహ ప్రవేశాలు చేయించి వారికి ఇంటి పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ధరణి పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ ములుగులో జరుపుకోవడం చాలా సం తోషంగా ఉందని ఆయన అన్నారు. డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపిపి పెద్దబాల్ లావణ్యఅంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మఅర్జున్‌గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్య క్షుడు నర్సింహ్మారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, వైస్ ఎంపిపి దేవేం దర్‌రెడ్డి, సర్పంచ్‌లు హంసమహేష్‌యాదవ్, వెంకట్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఎంపిటిసిలు హరిబాబు, ప్రవీణ్, తెరాస మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకుడు జుబేర్, తెరాస నాయకులు కొన్యాల బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ముర్రుపాలు బిడ్డకు అమృతం

**నారాయణఖేడ్, ఆగస్టు 3 ప్రభాతవార్త:** పుట్టిన బిడ్డకు ముర్రుపాలు అమృతంలాంటివని అంగన్‌వాడీ టీచర్ జట్ల ఇందిరా అన్నారు. బుధవారం నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో అంగన్‌వాడీ రెండవ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం సర్పంచ్ కాసులబాధ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు ఎ.ఎన్.ఎం.లతో సమావేశం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవన్నారు. తల్లి పాల కంటే బలవర్ధకమైనది ఏది లేదన్నారు. బాలింతలు ప్రభుత్వం సరఫరా చేసే గుడ్లు పౌష్టికహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పుట్టిన పిల్లలు శక్తివంతంగా ఉండాలంటే కనీసం సంవత్సరం వరకు తల్లిపాలు తాగించాలని ఆమె సూచించారు. ఎంపీటీసీ కాసులబాద లక్ష్మి, ఎ.ఎన్ఎం శాంత, ఎన్.లక్ష్మి,శ వర్కర్లు, తల్లు లు తదితరులు పాల్గొన్నారు.

### రెండు విడుతలుగా తొలి మెట్టు కార్యక్రమాలు



తొలిమెట్టుపై అవగాహన కల్పిస్తున్న రిసోర్స్ పర్సన్‌ల దృశ్యం

**నాగల్‌గిద్ద, ఆగస్టు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలి మెట్టు కార్యక్రమాన్ని మండలంలో రెండు విడతలుగా నిర్వహించి వంద శాతం ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కోర్స్ డైరెక్టర్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో 50 శాతం, రెండవ విడతలో మరో 50 శాతం మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చదువుపై, క్రీడలపై అవగాహన కల్పించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న తొట మొట్టు కార్యక్రమం విజయవంతం చేయాల్సిన అవసరం ప్రతి ఉపాధ్యాయుడిపై ఉందన్నారు. కార్యక్రమంల రిసోర్స్ పర్సన్‌లు ఎం నరసయ్య, వినయ్‌కుమార్, అప్పారావు, రమేశ్‌కుమార్, కాంతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు ఎస్సై అవగాహన

**కొల్చారం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొల్చారం ఎస్ఐ సారా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి ఎక్స్‌రోడ్‌లో ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహక కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానంగా ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని యువతను ఆకర్షించి, రుణాలు ఇస్తున్నారన్నారు. తీరా వసూలు సమయంలో అధిక వడ్డీ పేరిట మానసిక వేదనకు గురి చేయడం జరుగుతుందన్నారు. వీటికి దూరంగా ఉండాలని ఎస్ఐ హెచ్చరించారు. బ్యాంకు వారిమని ఖాతాదారులకు ఫోన్‌చేసి ఓటీపి చెప్పమని అడిగితే ఓటీపి చేప్పకూడదని, మొబైల్‌లో వచ్చే బ్లూకలర్ మెసెజ్‌లు క్లిక్ చేయవద్దని, ఓటీపీలు చెప్పితే ఖాతా నుండి డబ్బులు మాయం చేయడం జరుగుతుందని దీనికి అడ్డుకట్ట వేయాలన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తారాసింగ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ దశరథ్

### విద్యార్థులకు ప్రాథమిక దశ కీలకం

**మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్**

**మునిపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త:** విద్యార్థులకు ప్రాథమిక దశ కీలకమని, కనీస సామర్థ్యాల సాధనకు "తొలిమెట్టు" కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందని సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయినుండే వివిధ అంశాలలో కనీస సామర్థ్యాలు సాధించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మునిపల్లి మండల కేంద్రంలో జరిగిన ఇట్టి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... ప్రతి ఉపాధ్యాయుడు "తొలిమెట్టు" కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఉపాధ్యాయుడికి ఒక ఆయుధంలా ఉపయోగపడుతుందని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులందరూ అంకిత భావంతో ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ పిలుపునిచ్చారు. "తొలిమెట్టు" కార్యక్రమం నోడ్ అధికారి కృష్ణయ్య, రిసోర్స్ పర్సన్‌లు మల్లేశం, సంతోషమ్మ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌టియు సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న నాయకులు

**జహీరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** 2022 పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గుండు లక్ష్మన్ ప్రారంభించారు. బుధవారం డివిజన్ పరిధిలోని జహీరాబాద్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, మండల కేంద్రమైన రాయికోడ్, ఝరాసంగం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా మండలాల పిఆర్‌టియు అధ్యక్షులు తులసీరామ్ రాథోడ్, విఠల్, డి శ్రీనివాస్, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

### చేపల వేటకు వెళ్లి మృత్యువాత

**పాపన్నపేట, ఆగస్టుగ 3, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లిన మత్యకారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నాగ్సాన్‌పల్లి గ్రామ శివారులో వనదుర్గా ప్రజెక్టులో బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం... మెదక్ మండలంలోని కొంటూర్ గ్రామానికి చెందిన మరాడి శ్రీను (34) చేట వేట ద్వార జీవనం సాగిస్తుంటాడు. ఘనపూర్ ప్రాజెక్ట పొంగిపొర్లుతుండటంతో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదావశాస్తు నీటిలో పడి పోయాడన్నారు. నీట మునిగిన వ్యక్తిని కాపాడేలోగానే మత్యకారుడు శ్రీను అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడికి భార్య భూలక్ష్మి, ఒక కూతురు ఉన్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

### ఛలో హైదరాబాద్ ధర్నాకు తరలివెళ్లిన కార్మికులు

**పటాన్‌చెరు, ఆగస్టు 3, ప్రభాతవార్త:** వివిధ పరిశ్రమల సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు చేయ్యాలని సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాయిని నరసింహారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం ఛలో హైదరాబాద్ ధర్నా చౌకకు భారీగా తరలివెళ్తున్న కార్మికులు ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని ట్రాన్స్ పోర్టు, హమాలి, భవన నిర్మాణం వివిధ అసంఘటిత కార్మికుల సమస్యలను పరిష్కరించాలిని, కార్మిక చట్టాలలను ప్రధాని మోడీ వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు గత అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంనతరావు, శాంత కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, జయకుమార్, ఆనంద్, వివిధ పరిశ్రమల కార్మికులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

### డౌన్‌లోడ్స్‌ను అధిగమించిన ఐసీఐసీఐ ప్రు లైఫ్‌మొబైల్ యాప్

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్ ఒక మిలియన్ డౌన్‌లోడ్స్ మార్కును అధిగమించింది. తమ పాలసీల పట్ల పూర్తి నియంత్రణను పాలసీదారులక ఒదించే సౌకర్యానికి ప్రతీకగా ఇది నిలుస్తుంది. యాప్‌పై లభ్యమవుతున్న వినియోగదారుల లక్ష్యిత సృజనాత్మకత ఫీచర్లను వినియోగదారులు ఇష్టపడటానికి ఇది నిదర్శనం గా నిలుస్తుంది. మొబైల్ యాప్‌ను ఆధునీకరించడంవల్ల వినియోగదారులు తమ పాలసీల సంబంధింత సమాచారం తెలుసుకోవడంతో పాటు మొబైల్ నెట్‌వర్క్ కనెక్టి విటీ లేకపోయినప్పటికి సర్వీస్టులను చేయవచ్చని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మనీష్‌దుబే అన్నారు.